వ్యవసాయ సంఘం అధ్యక్షులుగా బాధ్యతల స్వీకరణ

కందుకూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త: రంగారెడ్డిజిల్లా సహకారఅధికారి ఉత్తర్వుల ఆదేశానుసారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కందుకూర్ పిఐసి అధ్యక్షులుగాసోమవారంనంఘంకార్యాలయంలోసత్తినేని వెంకట్‌రాంరెడ్డి బాధ్యతలు తీసుకోవడంజరిగింది. సంఘంలో రైతులకు అన్నిరకాల రుణాలను అందించడంలో, రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ, సంఘఅభివృద్ధి కోసంకృషిచేస్తానని అన్నారు. సంఘపాలకవర్గసభ్యులు సాదా పాండురంగారెడ్డి,గౌరపర్వతాలు, మండలనాయకులు బొక్కజంగా రెడ్డి, పల్లమహేష్, రాణప్రతాపరెడ్డి,ఇంజమూరిరాం చంద్రారెడ్డి, బొమ్మకూరి ప్రశాంత్, సురసాని వీరారెడ్డి ,అండేకర్ సురేందర్, బొర్ర రాములు, ఢిల్లీ శ్రీధర్, కార్యదర్శి నిమ్మయాదగిరిరెడ్డి, సిబ్బంది, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని ధర్నా

ఘటకేసర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: వికలాంగులకు కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలలో ఇచ్చిన ప్రకారం ఫింఛన్లు రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఘటకేసర్ తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్‌దారుల హక్కుల పోరాట సమితి, మాదిగరిజర్వేషన్ పోరాట సమితి సంఘాల ఆధ్వర్యంలో ఆఫీస్ మందు ధర్నా చేసి ఫించన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత, బీడి కార్మికులకు రూ.4 వేల పెంచాలని నినాదాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ రజినికి మెమోరెండం అందజేశారు. వికలాంగ నాయకులు మొక్క ఉపేందర్‌గౌడ్, లింగం, నర్సయ్య, అంజయ్య, రాము, యాదిగిరి, పద్మ, కృష్ణయ్య, పూలమ్మ, వనిత, రమణమ్మ, రాజు, ఎంఆర్‌పీఎస్ నాయకులు సగ్గు శివకుమార్, పంగ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ఘన సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,తదితరులు

రంగారెడ్డి జిల్లాసెప్టెంబరు16, ప్రభాతవార్త: విద్యార్థులనుతీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులపాత్ర మారవలేనిదని రాజేంద్రనగర్ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శంషాబాద్ ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారు పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేస్తారని ప్రశంసించారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది ఒక గొప్ప సేవ అని అన్నారు.పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి,ఉపాధ్యాయుల సంక్షేమానికికట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు.ఈకార్యక్రమంమండలంలోని ఉపాధ్యాయు లలోనూ తనఉత్సాహాన్ని నింపింది. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు,పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు పడి గాపులు

యూరియా కోసం బారులు తీరిన రైతులు

దోమ,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : మండలంలోని రైతులు యూరియా కోసం నానా అవస్తలు పడుతున్నారు.ప్రస్తుతం వరి,పత్తి,కంది,పంటలకు వేయడం కోసం యూరియాఎంతోఅవసరం ఈసమయములోయురియా కొరత ఏర్పడటముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత నెల నుండి యూరియా కొరత ఏర్పడింది.దదోమ మండలములో దోమ,మోత్కూర్ గ్రామాలలో ఉన్న రైతు ఆగ్రోస్ కేంద్రాల ద్వారాయూరియా సరఫరా జరుగుతుంది.ఆదార్‌కార్డు ద్వారా ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తలు అందిస్తున్నారు.దోమలో గత పదిహేను రోజుల నుండి మరింత యూరియా కొరత ఏర్పడింది.ఈ విషయంపై యూరియా దొరుకు తుందా లేదా అనే సందేహంతో రైతులు అర్ధరాత్రి నుండి ఆగ్రోస్ కేంద్రాల దగ్గర లైన్లో నిలబడుతున్నారు.ఉదయం లారి వచ్చేసరికి సుమారుగా 300 నుండి 400 వందల మంది రైతులు లైన్లో నిలబడుతున్నారు.ముందుగా వచ్చిన రైతులకు యూరియా దొరకగా లైన్లో ఉన్న సగం మంది రైతులకు యూరియా దొరకపోవడంతో ప్రభుత్వం,అదికారులపైఉసురుమంటుతమగ్రామాలకుతిరిగివెళ్ళిపోతున్నారు. సోమవారం నాడుదోమ రైతు ఆగ్రోస్ కేంద్రంనకు450 బస్తాల యూరియా లారీరాగా 80 మందికి పైగా యూరియా బస్తలుదొరకక పోవడంతో రైతులు తమగ్రామాలకు వెనుతిరిగిపోయారు.అదికారులు ప్రజాప్రతినిదులు స్పందించి యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

అక్రమంగానిర్మిస్తున్న షెడ్డు సీజ్

శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని సర్వేనెంబరు 334గల దానిలో అక్రమంగా అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు గుర్తించి ఆ యజమానికి నోటీసులు ఇచ్చినా పనులు నిలిపివేయకుండా, అధికారుల ఆదేశాలు భేఖాతరు చేస్తూ యధావిధిగా నిర్మాణ పనులు కొనసాగిస్తుండటంతో ఆ షెడ్డ్‌ను సందర్శించి పనులు జరగకుండ సీజ్ చేశామని తూంకుంట మున్సిపల్ టిపిఓ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఏడవ వార్డు పరిధి సాయినగర్ కాలనీ ప్రాంతంలో సర్వేనెంబరు 334గల భూమిలో అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులు కొనసాగటం నోటీసులు ఇచ్చినా పనులను యజమానులు ఆపకపోవటంతో టిపిఓ శ్రీధర్, సిబ్బందితో కలిసి సందర్శించి ఆ షెడ్ నిర్మాణ పనులు జరుగకుండ సీజ్ చేశారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్‌ను నిర్మిస్తున్నారని పలుసార్లు నోటీసులు ఇవ్వటం జరిగిందని అన్నారు. అయితే ఈ నెల 14వ తేదీన మరోసారి ఆ షెడ్ నిర్మాణ పనులను నిలిపివేయాలని నోటీస్‌ను యజమానికి అందజేసినా నిర్మాణ పనులు కొనసాగించటంతో ఆ షెడ్ నిర్మాణ పనులు ఆపటానికి సీజ్ చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు, సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలోనూ అదనపు కలెక్టర్‌కు అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు, అధికారులు నోటీసులు ఇచ్చినా ఆ పనులు ఆపటం లేదని నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందటంతో మున్సిపల్ అధికారులు స్పందించి నోటీసులు ఇవ్వటం, ఆ తరువాత పనులు వారు నిలిపివేయకపోవటంతో ఆ షెడ్ నిర్మాణ పనులు ఆపాలని షెడ్‌ను సీజ్ చేశామన్నారు. ఆ షెడ్‌ను ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎన్.సులోచనరెడ్డిలు అనుమతులు లేకుండ షెడ్ నిర్మాణాలు చేస్తున్నారని ఇటీవల 14న షెడ్ నిర్మాణ పనులను ఆపాలని వారికి నోటీసు ఇచ్చినా పనులు మాత్రం ఆపకపోవటంతో మంగళవారం తూంకుంట మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీధర్, సిబ్బందితో విచ్చేసి మున్సిపల్ బ్యానర్ ఏర్పాటు చేసి ఆ షెడ్‌ను సీజ్‌చేసినట్లు తెలియజేశారు.

చైర్మన్ల మార్పుతో కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు

నూతన చైర్మన్లు రైతులకు అందుబాటులో ఉండాలి.
-సకాలంలోయూరియా,ఎరువులు,రుణాలు అందించేందుకు చర్యలు
- మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సహకార బ్యాంకు సింగిల్ విండో చైర్మన్‌లను తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం వెనువెంటనే సింగిల్ విండో చైర్మన్‌ల స్థానంలో కొత్తగా ఇంచార్జి చైర్మన్‌లను నియమిస్తూ ఆదేశాలను జారీ చేయడంతో రంగారెడ్డి జిల్లాలో గతంలో కొనసాగిన సింగిల్విండో చైర్మన్‌లను దాదాపుగా తొలగిస్తూ కొత్తవారిని నియమిస్తూ వారికి సహకార బ్యాంక్ అధికారులు ఆదేశాలను జారీ చేశారు. దీంతో రంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగిల్ విండో చైర్మన్‌ల మార్పుతో జిల్లా వ్యాప్తంగా అన్ని సహకార సంఘాల్లో దాదాపుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లను సింగిల్విండో చైర్మన్లుగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి రంగారెడ్డి జిల్లాలోని అర్బన్ ప్రాంతాలతో పాటు రూరల్ ప్రాంతాల్లోని కొత్తగా సింగిల్‌విండో చైర్మన్ పదవి బాధ్యతలను చేపట్టారు గతంలో సింగిల్విండో చైర్మన్‌గా కొన్ని సంవత్సరాలు పాటు కొనసాగిన చైర్మన్ ల పదవి కాలం పూర్తి కావడం వల్ల వారిని కొంతకాలం పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తూ వచ్చినప్పటికీ రంగారెడ్డి జిల్లాలో గత సహకార సంఘాల చైర్మన్ లను అత్యధిక శాతం డైరెక్టర్లు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే గెలుపు పొందడం అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉండగా ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా రంగారెడ్డి జిల్లాలో కూడా యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తుగా తరలిరావడం వారికి సకాలంలో యూరియాను అందించడంలో సహకారశాఖ పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యించింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తడం దీంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహకార బ్యాంకుల్లో కొనసాగుతున్న చైర్మన్‌లను డైరెక్టర్లను మార్చాలా లేక రద్దు చేయాలని ఆలోచనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తదితరులు ఒక కార్యచరణ రూపొందించి తుదకు చైర్మన్‌లను మార్చి డైరెక్టర్లను మాత్రం యధావిధిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సహకార శాఖ సంఘాల్లో దాదాపుగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు కొంతమంది వైస్ చైర్మన్లు చైర్మన్‌లుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో వ్యవసాయ సహకార సంఘాల కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు ఒకసారిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఇక ఇటీవల మహేశ్వర

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకుడు మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పదవీకాలం పూర్తయిన సింగిల్ విండో చైర్మన్‌లను, డైరెక్టర్లను తొలగించి రాష్ట్ర ప్రభుత్వం ఇంచార్జీ చైర్మన్‌గా, డైరెక్టర్‌గా నియమించాలని ఈ విషయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో గత 15 రోజుల క్రితం ఫోన్లో మాట్లాడి ఈ చైర్మన్‌లను తొలగించి కొత్తగా ఇంచార్జీ చైర్మన్‌లను నియమించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ నిర్ణయం తీసుకుంటే రైతులకు సకాలంలో యూరియా అందించడానికి వీలుంటుందని మాట్లాడడం దానికి తుమ్మల నాగేశ్వరరావు అంగీకరించడం వెనువెంటనే వారం రోజుల్లో కొత్తగా సింగిల్ విండో ఇంచార్జీ చైర్మన్‌లను నియమిస్తూ ప్రభుత్వం వెనువెంటనే ఆదేశాలు ఇవ్వడం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇక కొత్తగా నియమించిన చైర్మన్లు రైతులకు సకాలంలో ఎరువులు యూరియా ఇతర సమస్యలు రాకుండా అందుబాటులో ఉండాలని సకాలంలో వ్యవసాయ రుణాలు కూడా అందించడానికి చర్యలు చేపట్టాలని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.

చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం

ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

చేవెళ్ల,సెప్టెంబర్16,ప్రభాతవార్త: చేవెళ్ల నియోజకవర్గ ంను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని,గ్రామీణ ప్రాంత ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన మంజూరు చేస్తామని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం లక్ష్మీగూడ గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్డు,5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, గుండాల గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, సాయిరెడ్డిగూడ గ్రామంలో 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, అల్లాడ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిదులతో స్ట్రీట్ లైట్స్,చన్‌వెల్లి గ్రామంలో 30 లక్షల నిధులతో సిసి రోడ్లు, 10 లక్షల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, గోల్లపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్,ధర్మసాగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్,కుమ్మెర గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్,రావులపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ముడిమ్యాల గ్రామంలో 40 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్‌ల పనులకు చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలేయాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లలొని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం రెవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి సిఎం రెవంత్‌రెడ్డి ఎన్ని నిదులైన మంజూరు చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఏమ్మెల్యేగా ప్రమాణం చేసిన నాటి నుండి నేటి వరకు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకుశ్రీకారంచుట్టానన్నారు. గ్రామీణ ప్రాంతాలైన గ్రామాలల్లో ప్రజలకు అవసమైన వసతులనుకల్పిస్తున్నామన్నారు.

గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంకోసంఎన్నినిధులైన మంజూరు చేస్తావ ఎన్నారు. గ్రామాలల్లో ప్రతి కాలనీల్లో సిసి రోడ్లను వెసి అభివృద్ధిచేయడమేలక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈకార్యక్రమంలోచేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్‌పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ బి.రాములు, చేవెళ్లసహకారసంఘంచైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ,గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి,గండిమల్కాపూర్‌మార్కెట్‌కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్ఆర్,మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్,

చేవెళ్ల మండలం రావులపల్లిలో సిసి రోడ్ల పనులకు శంఖుస్తాపన చేసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

మాజీఎంపిటిసిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గుండాల రాములు,కోత్తకాపు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులుకసారంశ్రీనివవాస్‌గౌడ్,రాంచంద్రయ్య, శ్రీనివాస్‌గౌడ్, బాను,లక్ష్మణ్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి ,మోహన్‌రెడ్డి,పడాలప్రభాకర్, రమేష్‌గౌడ్, హన్మంత్‌ండ్డి, బండారిశైలజ ఆగిరెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,చేవెళ్ల మహిళ కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు గోనే సరితా ప్రతాప్‌రెడ్డి,నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, మదుసూదన్ గుప్తా, రవీందర్,నరేందర్‌గౌడ్,శ్రీరాంరెడ్డి,మాణిక్యం, గోల్లపల్లి యాదయ్య,బుర్లా మహేష్, పాల్గొన్నారు.

సమగ్ర ప్రణాళికతో... పట్టణాభివృద్ధికి కృషి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
8వవార్డులోరూ.1 కోటితో
పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు

షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధిని ఒక ప్రణాళిక ప్రకారం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే 8వ వార్డులో సహితం పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సుమారు 1 కోటి రూపాయలతో పట్టణంలోని 8వ వార్డులో 1000 మీటర్ల సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం చుట్టారు. 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ జయప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై నూతన పనులకు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరంఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ, అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా కాలనీవాసుల సహకారంతో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. పట్టణ అభివృద్ధిని మూడు విడుతల్లో చేయడం జరుగుతుందని, మరో రెండు విడతల్లో సహితం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రచించడం జరిగందన్నారు. ప్రణాళిక ప్రకారం చేపట్టిన అభివృద్ధి పనులతో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయని, ప్రజల కష్టాలు తీర్చడమే తమ లక్ష్యమని, వారి అభీష్టం మేరకే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి కాలనీలో ప్రజల సమస్యలు వింటూవాటినిఒక్కొక్కటిగాపరిష్కారిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.

ఎమ్మెల్యే సహకారం మరువలేనిది : వార్డు ఇంఛార్జీ జయప్రకాష్. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో ఎమ్మెలల్యే వీర్లపల్లి శంకర్ సహకారం మరువలేనిదని, ఎమ్మెల్యే పట్టణాభివృంద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వార్డు ఇంఛార్జీ జయప్రకాష్ అన్నారు. గత పాలకులు 8వ వార్డును పూర్తిగా విస్మరించారని, ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, నేడు వార్డులో పలు కాలనీల్లో సుమారు 1కోటి రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్న శంకరన్నకు మా కాలనీల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ సునీతారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ఎం.డి.ఇబ్రహీం, శ్రీశైలం, 7వ వార్డు ఇంఛార్జీ కొప్పూనూరి ప్రవీణ్, మాధవులు, జూపల్లి శంకర్, రాజు, రుద్విన్, లింగం, అనీల్, విజయ్‌కుమార్, శంకర్, సాయికృష్ణ, వర్షా, సాయిరాం, నాగమణి, శరత్, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు చందాల వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు: సిఐ శ్రీనాథ్

శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త

దేవుళ్ల పేరుతో ఎవరైనా చందాల కోసం బలవంతపు వసూళ్లకు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంటలో యాదాద్రి,భువనగిరి జిల్లా బీబీనగర్‌కు చెందిన నలుగురు వ్యక్తులు దేవుళ్ల పేరుతో తూంకుంటలో చందాలు బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు పోలీసులకు అందటంతో శామీర్‌పేట పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ కథనం ప్రకారం బీబీనగర్‌కు చెందిన నాగరాజు, శ్రీనాథ్,లక్ష్మణ్, రాజు వీరు తూంకుంటలో దుర్గామాత విగ్రహం పెడుతున్నామని కొన్ని ఇళ్లలోకి వచ్చి చందాల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లు చేశారని, తూంకుంటకు చెందిన శివసాయి,నారాయణ, చంద్రారెడ్డికాలనీ వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం సమయంలో శివసాయి, నారాయణలు ఇంట్లో ఉండగ నలుగురు ఇంట్లోకి ప్రవేశించారని, ఒకరు ఆయన చేతికి దారం కట్టి, మరొకరు పేరు అడిగి పుస్తకంలో రాశారన్నారు. ఆ తరువాత తూంకుంటలో దుర్గామాత విగ్రహంను పెడుతున్నామని 20వేలు చందా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు, నాదగ్గర లేవు అని చెప్పగా మేము మీకు దారం కట్టాంత.తప్పనిసరిగా ఇవ్వాలని లేకపేతో వదలం అని బెదిరించినట్లు ఫోన్‌ఫేద్వారాబలవంతంగా 500రూపాయలు చెల్లింపు చేయించారని, విచారణలో అదే వ్యక్తులు మరో వ్యక్తి వద్ద 2వేల రూపాయలు డిమాండ్ చేసి దేవళ్ల పేరుతో మరికొంతమందిని కూడ బెదిరించి డబ్బులు వసూల్ చేసినట్లు బయటపడిందన్నారు. వీరు ఎటువంటి విగ్రహం పెట్టటం లేదని విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులువారినిఅదుపులోకితీసుకుని,వారి వద్ద నుంచి 4సెల్‌ఫోన్లు, 2బైక్‌లు,దారంబిండాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీశైలం పాతాళగంగలో పూలు, పత్రి నిమజ్జనం

పాతాళగంగలో పూలు, పత్రిని నిమజ్జనంచేస్తున్న దృశ్యం

సదాశివపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శ్రావణమాసంలో ప్రతిరోజు నందీశ్వరునికి(బసవన్న), అమ్మవారి పూజలు, విఘ్నేశ్వరునికి సమర్పించిన పూలు, పత్రిని 40సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న పరంపరను, ఈసారి 41వసారి కూడా అధ్యక్షులు గందిగా రాజు నేతృత్వంలో పత్రి, పూలు పాతాళగంగలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. తర్వాత, శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు గందిగారాజు మాట్లాడుతూ, శ్రావణమాసంలో అభిషేకాలు, పూజలు నిర్వహించిన భక్తులందరికీ, సమాజ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీగజేంద్రమోక్ష ఆశ్రమంలో పాదపూజ కార్యక్రమం

గజేంద్రమోక్ష ఆశ్రమంలో పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మండలపరిధిలోని అంతర్గాం గ్రామంలోని శ్రీగజేంద్రమోక్ష ఆశ్రమంలో మంగళవారం కరణ్ గజేంద్రభారతి మహారాజ్‌కు గురుపాద పూజా కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. అంతర్గాం గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాదపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు మహారాజ్ ఆశీర్వచనాలు చేశారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల కళాప్రదర్శనలు

కళా ప్రదర్శనలు చేస్తున్న కెజిబివి విద్యార్థినులు

మునిపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మునిపల్లి మండలం తాటిపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో హిందీ ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా కెజిబివి ప్రత్యేకాధికారి కవిత మాట్లాడుతూ జాతీయభాష అయిన హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు హిందీతోపాటు అన్నిభాషలు నేర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేజింతల్ జడ్పిహెచ్ఎస్‌లో హిందీభాషా దినోత్సవం

జడ్పిహెచ్ఎస్‌లో హిందీభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

న్యాల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మండలపరిధిలోని రేజింతల్‌గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం హిందీభాషా దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు. హిందీ జాతీయ, దేశభాష అని, హిందీ ప్రాముఖ్యతను విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, నాటికల ద్వారా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఎపిసి చైర్మన్ బసయ్యస్వామి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, క్రిష్ణ, సరిత, సంగమేశ్వర్, జైసింగ్, నరేందర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం
తెలంగాణ చీఫ్ అడ్వైజర్‌కు సన్మానం



బస్వరాజ్‌ను సన్మానిస్తున్న వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు

సదాశివపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజనాయకులు బసవరాజును జాతీయ బిసి సంక్షేమసంఘం తెలంగాణరాష్ట్ర చీఫ్ అడ్వైజర్‌గా నియమించినందుకు వీరశైవ లింగాయత్ సమాజనాయకులు ఘనంగా సన్మానించారు. సదశివాపేట వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ బిసిసంఘంలో స్థానంకల్పించినందుకు ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్‌లకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాసలహాదారులు అనిమిశెట్టి జయప్రకాష్, వీర్‌మహేందర్‌జీ, జిల్లా ఉపాధ్యక్షులు నందులు సన్మానించారు.

పాపన్నపేట మండల
యుటిఎఫ్ అధ్యక్షులుగా భూషణం

పాపన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులుగా భూషణం ఎన్నికయ్యారు. ఈమేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూషణం, ప్రధానకార్యదర్శిగా రఫీక్, కోశాధికారిగా కెవిఆర్ నాయుడు, ఉపాధ్యక్షులుగా బాబు, వనిత, సులక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా అనిల్‌కుమార్, శ్రావణ్‌కుమార్, మండలకార్యదర్శులుగా మోహన్‌రావు, వెంకటేష్, ఎల్లయ్య, నవీన్‌కుమార్, లక్ష్మణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా వ్యవహరించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి వ్యవహరించారు.

రెవిన్యూ క్లస్టర్‌కు జిపివోలు కేటాయింపు

పుల్‌కల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

ఉమ్మడి పుల్‌కల్ మండలానికి గ్రామ పరిపాలన అధికారులను నియమిస్తూ తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. మండలంలోని 15రెవిన్యూ గ్రామాలను 7క్లస్టర్‌లుగా విభజించి అధికారులను నియమించారు. గొంగ్లూరు క్లస్టర్‌కు ఎం.నాగయ్య, ఇటిక్యాల-లక్ష్మీసాగరకు మహమ్మద్ పాషా, పెద్దారెడ్డిపేట-రాయిపహాడ్-మంతూర్‌కు బబి ఆంజనేయులను జిపివోలుగా నియమించారు. పుల్‌కల్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న మాధవికి పుల్‌కల్-ముద్దాయిపేట, సింగూరు-పోచారంకు పిపి మహేశ్వరీని, ముదిమాణిక్యం-బస్వాపూర్‌కు బి.మహేశ్వరిని, మిన్పూర్-కోడూర్-ఇసోజిపేటకు రఘురాములును ఇంచార్జి క్లస్టర్లుగా నియమించారు.

పుల్‌కల్‌లో ప్రజాపాలన అధికారులు

చౌటకూరు మండలంలో...

చౌటకూరు మండలంలోని 14రెవిన్యూ గ్రామాలను 7క్లస్టర్లుగా విభజించి 7గురు అధికారులను నియమించారు. శివంపేట-గంగోజిపేటకు గొడుగు ఈశ్వర్, సుల్తాన్‌పూర్-సరాఫ్‌పల్లి-శేరిరాంరెడ్డిగూడెంకు బైండ్ల రమేశ్, కోర్పోలుకు బాయికాడి బాలయ్య, చక్రియాల్-లింగంపల్లికి-వెంకటకిష్టాపూర్‌కు మనీష, పోసానిపల్లికి ఎండి ఖాజాసమీర్, చౌటకూరు-బద్రిగూడెం-ఉప్పరిగూడెం-బొమ్మారెడ్డిగూడెం క్లస్టర్‌కు ఎన్.సత్యనారాయణలను నియమించగా అధికారులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

మాజీమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

మాజీమంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌లు

జహీరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు హైద్రాబాద్‌లోని స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయకుమార్, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నీల వెంకటేశంలు మానససరోవర తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా మాజీ మంత్రికి తీర్థప్రసాదాలు అందించేందుకు మాజీ మంత్రిని కలుసుకుని తీర్థప్రసాదాలు, రుద్రాక్షలు అందచేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసినవారిలో మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చోటుచేసుకుంటున్న సంఘటనకు తమ పూర్తిమద్దతు హరీష్‌రావుకే ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

రాబోయే ఎన్నికలలో బిసిలదే రాజ్యాధికారం

మునిపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

ఈనెల 17న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయపార్టీ ఏర్పాటుకు బిసిలు అధికసంఖ్యలో హాజరు కావాలని పొలిటికల్ జెఎసి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రమేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అంటే తెలంగాణ విమోచనదినం అని ఒకపార్టీ, విద్రోహదినం అని ఒకపార్టీ పబ్బంగడుపుతూ, ఎవరి రాజకీయాలు వారుచేస్తూ, బిసిలను నయవంచనకు గురిచేస్తూనే ఉన్నారన్నారు. సెప్టెంబర్ 17 అంటే ఏంటో బిసి రాజకీయపార్టీ ప్రకటన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వివరిస్తారన్నారు. బిసిలయుద్ధం ప్రారంభమైందన్నారు. దశాబ్దాలతరబడి బిసిలను దోపిడీచేస్తున్న అగ్రకులాలపై, పెత్తనం చెలాయిస్తున్న పార్టీలపై సమరశంఖం పూరించాలని రమేష్‌యాదవ్ అన్నారు.

ప్రహరీగోడ నిర్మాణానికి కార్పొరేటర్ భూమిపూజ

ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీలోని ముస్లిం శ్మశాన వాటికలో గతంలో కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న ప్రహరీగోడ స్థానంలో కొత్త ప్రహరీగోడ నిర్మాణానికి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ మంగళవారం 7లక్షల రూపాయలతో నిర్మాణపనులకు భూమిపూజా కార్యక్రమాలుచేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఘనీ, అబ్దుల్ గఫర్, అబ్దుల్ ఖదీర్, హబీబ్, జానీ, కిరోసిన్ హబీబ్, పీటర్ పాల్స్, అక్బర్, నయూమ్, అహ్మద్, అక్బర్, అలీబాబా, మోయినుద్దీన్ సామ్రాట్, శాంతమ్మ, శ్రీశైలం, ఇబ్రహీం, ఇర్ఫాన్, బాబా, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం కాదు...బకాయిల ప్రభుత్వం

-బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

తెలంగాణలో సాగుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వం కాదని, బకాయిల పాలన సాగుతోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ఫీజు బకాయిలకోసం సోమవారం విద్యాసంస్థలు బంద్, నేడు ఆరోగ్యశ్రీ బిల్లులకోసం ఆరోగ్యశ్రీ సేవలు బంద్‌ను ప్రకటించాయని గుర్తుచేశారు. అసమర్థ ప్రభుత్వవిధానాలతో విద్యార్థులకు కార్పొరేట్ చదువు, కార్పొరేటర్ వైద్యం అందనిద్రాక్షలా మారాయని విచారం వ్యక్తంచేశారు. విద్య, వైద్యంమీద ప్రత్యేకదృష్టి పెట్టాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణమని దుయ్యబట్టారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు కోట్లరూపాయలు మంజూరు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు ఫీజులు ఇవ్వడానికి, పేదప్రజలకు వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ బిల్లులకు పైసలులేవని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి రూ.1700కోట్ల ఫీజు బకాయిలు, రూ.1200కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని అంజిరెడ్డి హెచ్చరించారు.

మండల పించన్‌దారుల సంఘం అధ్యక్షుడిగా హఫీజ్

మండల పింఛన్‌దారుల నూతన కార్యవర్గం

పాపన్నపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

పాపన్నపేట మండల పింఛన్‌దారుల సంఘం అధ్యక్షులుగా హఫీజ్ ఎన్నికయ్యారు. మండలకేంద్రమైన పాపన్నపేట మంజీర గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా ఎ.సుధాకర్, ఫైనాన్స్ సెక్రటరీగా టప్పు రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వామన్రావు, ఉపాధక్షులుగా నర్సారెడ్డి, సరోజని, జాయింట్‌సెక్రటరీగా తిమ్మయ్యగాంధి లక్షి్మ, పబ్లిసిటీ కార్యదర్శిగా మహిపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జిల్లా పింఛన్‌దారుల సంఘం అధక్షులు జగదీష్‌చంద్ర, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోలి కుమార్, పరిశీలకులు సత్యనారాయణ, మండల సీనియర్ ప్రధానోపాధ్యాయులు కె.మహెందర్‌రెడ్డి, టి.మాణయ్య, మోహన్‌రాజు, తుకా రం, నర్సింగరావు, వెంకటేశం, రాజయ్య, డి.క్రిష్ణమూర్తి, క్రిష్ణమూర్తి, తది తరులు పాల్గొన్నారు.

కొల్లూర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

రామచంద్రాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని కొల్లూరు ఫేజ్-2 డబుల్ బెడ్‌రూం ప్రాంగణంలో మంగళవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెల్లా పూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, బిఆర్ఎస్‌యూత్‌నాయకులు సాయిచరణ్‌గౌడ్, మాజీకౌన్సిలర్లు, బిఆర్ఎస్‌నాయకులు, డబుల్ బెడ్‌రూం సెక్టార్ ఇన్‌చార్జీలు, మైనార్టీలు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

-ఎంపిడిఓ బిసి శారదాదేవి

సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

ఈనెల 17వ తారీఖున ఉదయం 9.45గంటలకు మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని మండలపరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బిసి శారదాదేవి పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఎంపిడిఓ బిసి శారదాదేవి ఆహ్వానించారు.

అంకితభావంతో పనిచేస్తే సత్ఫలితాలు

-సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్

-హత్నూర పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్

హత్నూర, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

విధులపట్ల అంకితభావంతో పనిచేస్తే సత్ఫలితాలు సాధించవచ్చునని జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ అన్నారు. వార్షికతనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతోకలిసి స్టేషన్ ఆవరణలో మొక్కనునాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్‌లో నమోదుచేయాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. విలేజ్ పోలీసు అధికారులకు తమకు కేటాయించిన విలేజ్‌పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామపెద్దలతో, యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిదిలోగల కేడీ, సస్పెక్ట్, రౌడీలను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదుచేయాలని, అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్‌ను వినియోగించి, వేలి ముద్రలను చెక్‌చేయాలని అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్‌గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాలను అదుపులో ఉంచాలని, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1,5 పెండింగ్‌లేకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సిసిటిఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టిఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్‌దర్పణ్, టిఈఐఆర్, సైబర్‌క్రైమ్ నియంత్రణ, సిడిఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్నిరకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టుసాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, విధినిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీపరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా, నేరుగా నన్ను కలుసుకోవచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎస్హెచ్ శ్రీధర్‌రెడ్డిని అభినందించారు. ఆయన వెంట పటాన్‌చెరు డియస్పీ ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయూం, సిసి విజయ్ పవార్‌లు ఉన్నారు.

శివాజీరావుపాటిల్‌కు
నివాళులు అర్పించిన చంద్రశేఖర్‌రెడ్డి

సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన సిర్గాపూర్‌కుచెందిన కాంగ్రెస్‌నాయకులు శివాజీరావుపాటిల్ అనారోగ్యంతో మృతిచెందినట్లు తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి శివాజీరావుపాటిల్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతిప్రకటించారు. చంద్రశేఖర్‌రెడ్డితోపాటు మాజీసర్పంచ్, నాయకులు యాదవరెడ్డి, శ్రీనివాసరావుపాటిల్, రామ్‌రావు, విఠల్‌రావు, శ్యామ్‌రావు, సంతోష్‌రావుపాటిల్, జమీల్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా రవికుమార్

-సన్మానించిన అధికారులు

హెచ్ఎం రవికుమార్‌ను సన్మానిస్తున్న ఎంపిడిఓ, ఎంఈఓ

జహీరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కోహీర్ మండలపరిధిలోని లాలకుంట పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడంతో మంగళవారం ఘనంగా సన్మానించారు. రైతువేదికలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులు రవికుమార్‌తోపాటు ఆయాపాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి ఎంపిడిఓ భారతి, మండలవిద్యాధికారి జాకీర్ హుస్సేన్, తహసీల్దార్‌లు శాలువాలుకప్పి మొమెంటోలు అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మొమెంటోలు అందుకుంటున్న ఉపాధ్యాయులు

చిలిపిచెడ్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మండల కేంద్రమైనటువంటి చిలిప్‌చెడ్ రైతువేదిక శీలంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో మండలవిద్యాధికారి విటల్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులసేవలు విలువైనవని, ఉపాధ్యాయులందరూ సమష్టిగా కృషిచేయాలని తెలిపారు. అలాగే మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రశాంత్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధనమూర్తి, వివిధ పాఠశాలల గెజిటెడ్ హెడ్మాస్టర్లు, వివిధసంఘాలనాయకులు పాల్గొనడం జరిగింది. మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తారాసింగ్, ఎస్.కృష్ణ, మోహన్, పద్మజ, శంకర్ సింగ్‌రాథోడ్, శ్రీనివాస్, ఎస్.విష్ణు, విష్ణువర్ధన్, మధులత, మురళి, శ్రీకాంత్, సోబి, మహేష్‌కుమార్, వెంకటకృష్ణ, బుచ్చి రాములు, శ్రీలత, అనిల్, స్వప్న, రామచంద్రారెడ్డి ఎంపికయ్యారు.

దీక్షబూనిన గిరిజనులు

మాట్లాడుతున్న శేఖర్ మహరాజ్

కంగ్టి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:

కంగ్టి మండలంలో దెగుల్వాడి చందర్నాయక్ తండాలో మంగళవారం గిరిజనులు గ్రామంలో భవాని..సేవాలాల్‌మందిరంవద్ద పౌరదేవి పూజారి శేఖర్‌మహారాజ్ చేతులమీదుగా భక్తులు దీక్షను స్వీకరించారు. తదనంతరం భోగబండార్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రసాదం స్వీకరించారు. మహారాజ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడచుకోవాలని, అందరు ఐక్యతతో ఉండాలని, దీక్షలు చేపట్టినవారికి సహాయం చేయాలని సూచించారు. మహారాజ్‌తోపాటు చంద్రశేఖర్‌రెడ్డి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానంచేసి తీర్థప్రసాదాలు అందించారు.

తీరని యూరియా కష్టాలు

-ఉదయం నుంచే యూరియా కోసం పడిగాపులు

చందంపేట సహకార సంఘం ముందు బారులుతీరిన రైతులు

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

రైతన్నను రోజు రోజుకు యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. పొద్దస్తమానం పడిగాపులు పడిన కావలసినన్ని యూరియా బస్తాలు దొరకడం లేదు. తిండి తిప్పలు మానేసి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. మంగళవారం మండలంలోని చందంపేట సహకార సంఘం వద్ద వివిధ గ్రామాల రైతులు తెల్లవారు జాము నుంచే పడిగాపులు పడుతున్నారు. సహకార సంఘాల వద్దకు యూరియా వచ్చిందని తెలియగానే పెద్ద ఎత్తున మహిళా రైతులు, రైతులు అక్కడికి తరలివెళ్లి చెప్పులను క్యూ లైన్లో పెడుతున్నారు. అలాగే రైతులు కూడ క్యూ లైన్‌లో నిల్చోంటున్నారు. పోలీసులు కల్పించుకొని వారిని సముదాయించి వరుసలో నిల్చొబెడుతున్నారు. ప్రభుత్వం స్పందించి యూరియా కోరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

రక్తదానం చేసిన బిజెపి నాయకులు

సిర్గాపూర్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినంను పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మండల బిజెపి అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ్‌రాజ్, ఎం.గోపాల్‌రెడ్డి, సూర్యకాంత్, అంబన్న, సుభాష్‌నగర్, నర్సింగ్‌రావుపాటిల్, బాలాజీపాటిల్, సంబాజిపాటిల్, బూత్‌నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడే పికెట్ పార్కులో అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ

పికెట్‌లో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన హటల్ బిహారి వాజ్‌పేయ్ పార్కును పరిశీలిస్తున్న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ,మాజీ పిపి రామకృష్ణ తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ సమీపంలోఉన్న 7 ఎకరాల విస్తీర్ణంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్‌పేయి పార్కును అన్ని హంగులతో ఏర్పాటు చేశారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ పార్కును, అటల్ బిహారి వాజ్ పేయ్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్నీ, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఛీఫ్ ఇంజనీర్ సి.హెచ్.ఉమా శంకర్, జలమండలి సూపరిండెంట్ రాజ్‌కుమార్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అడ్డగుట్టను చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి : లింగాని ప్రసన్న

పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లను అందజేస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌ను చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య సిబ్బంది, బస్తీ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అడ్డగుట్ట కార్పోరేటర్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ చెత్త రహిత సమాజం కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పిజెఆర్ నగర్, ఎల్లమ్మబండలో కార్పొరేటర్ పర్యటన

పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలలో డ్రైనేజీ, పారిశుధ్యానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీలోని డ్రైనేజ్ లైన్స్‌కు సంబంధించి అవసమైన బడ్జెట్‌ను ఎస్టిమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్‌ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్ల మీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి, వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జి.రవి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ హిల్స్ రోడ్డు మీద పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందిస్తున్న సంఘం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లిలోని గ్రీన్ హిల్స్ రోడ్డులో గల బహుళ అంతస్తుల సముదాయలైన రెయిన్‌బో విష్టాస్ రాక్ గార్డెన్, మెరినా స్కై, రేయిన్బో విష్టా పేస్ 1 సంఘాలు సంయుక్తంగా కూకట్‌పల్లి శాసనసభ్యులు మాదవరం కృష్ణారావుని మంగళవారం కలిసి తమ ప్రధాన సమస్య గ్రీన్ హిల్స్ రోడ్డు మీద పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. దాదాపు 15 వేల మంది నివసిస్తున్న ఈ సముదాయాల నుండి ఇందులో ఉపాది కోసం రోజు వచ్చే 3వేల పైచిలుకు మహిళలు నిత్యం వేల సంఖ్యలో రోడ్డుకు అటువైపు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారనీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రానున్న కాలంలో కొత్తగా రాబోయే సముదాయల ద్వారా వేల సంఖ్యలో నివాసాలు రాబోతున్న తరుణంలో పాదచారులకు ప్రదాన సమస్యకు పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయించి రంగదాముని మార్గం నుండి మాధాపూర్‌కు ప్లై ఓవర్ నిర్మాణానికి కూడా ప్రయత్నంచేసి శాశ్వత పరిష్కారం చూపమని బండి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మూడు సముదాయాల సంఘాల సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సముదాయాల సభ్యులు టి.సత్యనారాయణరెడ్డి, ఓంకార్ రెడ్డి, రామారావు, రామ్ తిలక్, సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్టలో మాజీ నక్సలైట్ అరెస్ట్

అడ్డగుట్ట,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: వికలాంగులతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు విధి నిర్వాహనలో ఉన్న కానీస్టేబుల్‌పై చేయి చేసుకున్న మాజీ నక్సలైట్‌ను అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్టలోని మారేడ్‌పల్లి తహశీల్ కార్యాలయం ముందు నివాసం ఉంటున్న మాజీ నక్సలైట్ తిరుమల్ రావు (50) అనే వ్యక్తి జనజీవన శ్రవంతిలో చేరి కొన్ని సంవత్సరాల నుంచి ఎమ్మార్వో కార్యాలయం వద్ద జిరాక్స్, స్టేషనరీ వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 15న వికలాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లను పెంచాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసేందుకు కార్యాలయం వద్దకు వచ్చి మరి కొంత మంది రాక కోసం కార్యాలయం ముందు ఉన్న తిరుమల్ రావు జిరాక్స్ సెంటర్ ముందు వేచి ఉన్నారు. తన జిరాక్స్ సెంటర్ నుంచి వెళ్లి పోవాలని తిరుమల్ రావు వికలాంగులను బూతు మాటలతో తిడుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. వెంటనే వారు 100కు డయల్ చేశారు.దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని తెలుసుకుంటుండగా విధి నిర్వాహనలో ఉన్న కానీస్టేబుల్ విధులకు ఆటంకపరుస్తూ చేయి చేసుకున్నాడు. వారి ఫిర్యాదు మేరకు తిరుమల్ రావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కిరణ్ కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

మహానుభావుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య : బండారు దత్తాత్రేయ

రవీంద్రభారతి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : ప్రతీవ్యక్తి తాను అనుకున్న పనిని, లక్ష్యాన్ని ప్రేమిస్తే తప్పక విజయం సాధించినట్లేనని మోక్షగుండం విశ్వేశ్వరయ్య సందేశమిచ్చారని హర్యానా మాజీ గవర్నరు, కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇంజనీర్ భారతరత్న విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు ఆయన విశేషసేవలు, విశాఖ నౌకాశ్రమ నిర్మాణం, ముఖ్యంగా 1809లో అప్పటి నిజాం నవాబు ఆహ్వానం మేరకు హైదరాబాద్‌కు వచ్చి వరద నివారణకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నిర్మింపజేశారని, ఆయన పుణ్యమానని నేటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నవి ఈరెండేనని దత్తాత్రేయ గుర్తు చేశారు. విశ్వేశ్వరయ్య కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1955లో అత్యున్నత ప్రతిష్టాత్మక భారతరత్నతో సత్కరించి గౌరవించిందని చెప్పారు. ఈరోజు వివిధరంగాల్లో విశేషసేవ లందిస్తున్న ఇంజనీర్లకు ఆయన స్మారక పురస్కారాలు అందించడం హర్షదాయకమని సంస్థ కార్యవర్గాన్ని ప్రశంసించారు. మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో విశ్వేశ్వరయ్య

పురస్కారగ్రహీతలతో బండారు దత్తాత్రేయ, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ. వెంకటేశ్వర్లు, చారి తదితర అతిథులు

స్మారక అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు నేతృత్వంలో, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, ఆర్. సాయికుమార్ పర్యవేక్షణ, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ, విశిష్ట అతిథులు ఇ.వెంకటేశ్వర్లు, సిహెచ్.రఘురామారావు, కె.ఈశ్వర్‌చారి తదితరులతో కలిసి వివిధరంగాల్లో విశేష కృషిచేస్తున్న 30మంది ఇంజనీర్లను ఘనంగా సత్కరించి విశ్వేశ్వరయ్య స్మారక అవార్డులు-2025 ప్రదానంచేసి వారి సేవలను ప్రశంసించి అభినందించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి : బద్దం మహిపాల్ రెడ్డి

మెహిదీపట్నం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : నిజాం నిరంకుశ పాలనలో రజాకర్ల అరాచకాలకు అడ్డుకట్ట వేసి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని బిజెపి తెలంగాణ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించడంతో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంగళవారం గుడిమల్కాపూర్ లోని బిజెపి కార్యాలయంలో కార్వాన్ ఇన్ చార్జ్ ఠాకూర్ అమర్ సింగ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకికవాదంతో తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాబోయే కాలంలో గోల్కొండ కోట పై బిజెపి జెండా ఎగరవేయడంతో పాటు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తామన్నారు. బుధవారం సికింద్రాబాద్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి తెలంగాణ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, కార్వాన్ బిజెపి ఇన్ చార్జ్ ఠాకూర్ అమర్ సింగ్.

లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధికారికంగా పాల్గొంటారని తెలిపారు. తెలంగాణలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, యోగిరాజ్ సింగ్, పూర్ణచంద్రరావు రాజా కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధికారులను కోరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21, 22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15లో వున్న స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లాల అక్రమ నిర్మాణాలపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రజావాణిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్3 బ్లాక్ నెంబర్ 21, 22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15ను కబ్జా చేసి సర్వే నెంబర్ 274లో పత్రాలతో పర్మిషన్ తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారని అన్నారు. నిజాంపేట్‌లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారిందన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్,

ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పాలబిందెల శ్రీనివాస్

మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ, టౌన్ ప్లానింగ్ సరితలకు అనేక సార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు. వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం : ఉప కమిషనర్ నరసింహ

జీడిమెట్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజావాణిలో పారిశుధ్య పనులు, మట్టి దిబ్బలు పలు రకాల సమస్యలపై కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకు సోమవారం ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేష చారి ప్రజావాణిలో ఫిర్యాదు చేసి, నిరసన తెలిపిన నేపద్యంలో ఉప కమిషనర్ మంగళవారం ఉదయం ఎస్సార్ నాయక్ నాయక్ విచ్చేసి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని, స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కనుక ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, జవాన్ జిలాని, చిట్యాల శివ కుమార్ కాలనీ పెద్దలు పిన్నమనేని వెంకటేశ్వరరావు, సదానంద

ఎస్.ఆర్ నాయక్ నగర్‌లో వర్యటిస్తున్న ఉప కమిషనర్ నరసింహ

చారి, కిషోర్, సింహాచలం, సోమేశ్వరరావు, వల్లూరు ప్రసాద్ నూకరాజు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌ని పరిశీలించిన డిసిసిబి చైర్మన్ సత్తయ్య

మంచాల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మండల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని డిసిసిబి చైర్మన్, కొత్తకుర్మసత్తయ్య పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో సహకార రైతుల కోసం కూరగాయల మార్కెట్ నిర్మించ డం చాలా సంతోషకరం అన్నారు త్వరలో సహకార సంఘాల ద్వారా పాల సేకరణ కేంద్రాలు కూడాఏర్పాటుచేస్తామని తెలిపారు. రైతులు సహకార సంఘాల్లో తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి సహకార సంఘం బలోపేతానికి ప్రతి ఒక్క రైతు కృషి చేసి మళ్లీ కొత్త రుణాలు తీసుకోవాలి అని అన్నారు. ఈ మార్కెట్ ను ఈ నెలాఖరులో ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మంచాల వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ ,వెదిరె హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,ఇబ్రహీం పట్నంమార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్,మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముది రాజ్, ఆరుట్ల మాజీఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,అంతటిరాజుగౌడ్,చిందంఐలయ్య కావలి దర్శన్ మహమ్మద్ అష్రఫ్ దాసరమోని భాస్కర్ పాల్గొన్నారు.

ఉపఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ అన్నారు. మంగళవారం బోరబండ డివిజన్ పరిధిలోని సైట్1 కాలనీ మధురానగర్ బస్తీలల్లో స్తానిక కార్యకర్తలతో కలిసి పర్యటించి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమై ఆత్మీయంగా పలకించారు. బస్తీలలోని ప్రజలు పార్టీలకు అతీతంగా మాగంటి సునీతా గోపినాథ్‌ను హ క్కున చేర్చుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పేదలకు అండగా కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్

-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అత్తాపూర్ సెప్టెంబరు16,ప్రభాతవార్త :

పేదలకు కళ్యాణలక్ష్మీ,షాదిముబారాక్ పథకం ఎంతో అండగా నిలుస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ,షాదిముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై తహసీల్దార్ బి.రాములుతో కలిసి 276 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు లబ్ధిదారులు, సిబ్బంది ఉన్నారు...

విద్యార్థి అదృశ్యం

కేశంపేట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

విద్యార్థి అదృశ్యమైన ఘటన కేశంపేట మండల పరిధిలోని పుట్టని గుడా గ్రామపంచాయతీ కంకి రాళ్ల తండా లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టవానిగూడ తండాకు చెందిన పాలవత్ రవి పెద్ద కుమారుడు పాతావత్ వరుణ్ వయసు 13 సంవత్సరాలు కొత్తపేటలోని ఎస్సీ వెల్ఫేర్ బాలుర హాస్టల్లో 9వ తరగతి చదువుతున్నాడు, ఈనెల 14వ తేదీ ఆదివారం హాస్టల్ నుండి రవి తమకుమారుని ఇంటికి తీసుకువచ్చారు, తిరిగి 15వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో హాస్టల్ కు వెళుతున్నానని ఇంటి నుండి బయలుదేరి వెళ్లినాడని రవి సాయంత్రం హాస్టల్ కు ఫోన్ చేసి కొడుకు గురించి తెలుసుకోగా హాస్టల్ కు రాలేదని తెలిపారని తెలిపారు. తెలిసినవారికి, బంధువులకు తమ కుమారుడి ఆచూకీ కోసం ఫోన్లు చేసి తెలుసుకోగా ఎక్కడ కూడా తమ కుమారుడి ఆచూకీ లభించలేదని విద్యార్థి తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు.

అంబేద్కర్ భవన్ కావాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళితులకు, పేద, మధ్యతరగతి ప్రజల అవసరం నిమిత్తం అంబేద్కర్ భవన్ కావాలని దళిత హక్కుల పోరాట సమితి, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజావానిలో సోమవారం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసు రత్నం మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 1,50,000 మంది ఎస్సీ, ఎస్టీ ఉప కులాల ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ కులాలవారికి 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములలో ఉన్నటువంటి వారికీ భూ భారతిలో పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఇందిరమ్మ ఇల్లు కూడా దళితులందరికి ఇవ్వాలని

అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏసురత్నం

కోరారు. బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రంతం అవుతుందని, ఆ భూమిలో ఎస్సీ సామజిక వర్గ పేద, మధ్యతరగతి ప్రజల కోసం అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బక్క మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఆశి యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం కులస్తులకు భవనం కల్పించండి

నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

వడ్డెర కమిటీ సభ్యులు, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపురము రమ ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డిని, ఎమ్మార్వోలను కలిసి వడ్డెర సంఘం కుల భవనం కల్పించాలని కోరారు. కార్మిక విభాగం వైస్ ప్రెసిడెంట్ ఎల్లస్వామి, దండుగల స్వామి, మంజునాథ్, కొంతమంది వడ్డెర కమిటీ సభ్యులు కలిసి హనుమంత్ రెడ్డిని వడ్డెర కుల భవనం కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన హనుమంత్ రెడ్డి వెంటనే ఎమ్మార్వోకి కాల్ చేసి చెప్పడం జరిగింది. తర్వాత కమిటీ సభ్యులకు ఎమ్మార్వోని కలవమని చెప్పడం జరిగింది. ఎమ్మార్వోని కూడా కలవడం జరిగిందని

కొలను హనుమంత రెడ్డిని కలిసిన వడ్డెర కమిటీ సభ్యులు

రమ తెలిపారు. ఎమ్మార్వో కూడా సానుకూలంగా స్పందించి నాలుగు రోజులు ఆగితే ఏర్పాటు చేస్తాం అన్నట్టు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, రాములు, వెంకటేష్, రాజు, రామకృష్ణ, శేఖర్, శాంతయ్య, రాములు, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

పరిగి మార్కెట్‌లో కంపు

పరిగి టౌన్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

పరిగి మున్సిపల్ పరిధిలో బురద మయంగా మారింది కుళ్ళిన కూరగాయలు మరియు చెత్త చెదారం తో దుర్వాసన రావడం జరుగుతుంది దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి శుభ్రపరచాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు మున్సిపల్ చైర్మన్ పదవి కాలం అయిపోయి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎన్నికల జరపలేదని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొందరగా ఎలక్షన్ల నిర్వహించాలని కోరుతున్నారు ఈ ప్రభుత్వం ఎలక్షన్లో నిర్వహిస్తే ఓడిపోతామని భయంతో ఎలక్షన్లు నిర్వహించడం లేదు అని మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఒక ప్రకటనలో చూసించినారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే త్వరగా ఎలక్షన్లో నిర్వహించాలని కోరుకుంటున్నారు పరిగి మున్సిపల్ లో అభివృద్ధి పనులు కుంటూ బట్టి పోయినాయి

ఎరువుల గోదాంలో తనిఖీలు

**మంచాల,సెప్టెంబ

ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం

మాట్లాడుతున్న ఎస్‌ఓ మమత

పెద్దేముల్, సెప్టెంబరు16, ప్రభాతవార్త: ప్రకృతినికాపాడితేనే భవిషత్తు సురక్షితమని తాండూరు పారెస్టు సెక్షన్ అధికారి మమత అన్నారు. మంగళవారంప్రపంచ ఓజోన్ డే సందర్భంగా పెద్దేముల్ మండలం కందనెల్లి జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆమేముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ఓజోన్ పొర భూమి జీవాలకు కవచమని, పర్యావరణాన్ని కాపాడటం మన అందరికర్తవ్యమని అన్నారు. సోషల్ వర్కర్ వెంకట్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఒక మొక్కను నాటడం ద్వారా భవిషత్తు తరాలకు పచ్చని వాతవరణం అందించవచ్చునిఅన్నారు. పర్యావరణంపై ప్రేమ పెంచుకుంటేనే జీవవైవిద్యం సురక్షితమవుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కోసం సేవ్ కల్చర్, సేవ్ ఎన్విరాన్మెంట్, సేవ్ వరల్డ్‌తో తీసిన మర్రిచెట్టు సినిమాను విద్యార్థులకు చూయించారు. జిహెచ్‌ఎం ఎస్, శివకుమార్, ఉపాధ్యాయులు సత్యం, రమాదేవి, లావణ్య సంతోష్‌కుమార్, అనురాధ, పీఈటీరాధకృష్ణ, శ్రీధర్, శివప్రసాద్, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేస్తున్న మహేందర్‌రెడ్డి

పెద్దేముల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త: ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలంఇందూర్ గ్రామానికి చెందిన చాంద్‌బీ గత కరోనా కాలంలో ఆసుపత్రి పాలై చికిత్స పొందుతు మృతిచెందింది. ఈ నేపథ్యంలో చాంద్‌బీ కుమారుడుమహ్మద్ అలీచదువులు, ఆసుపత్రి బిల్లులతో చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డిని సహాయం కోరగా రూ. 60 వేల చెక్కును మహ్మద్ అలీ, సయ్యద్ మూసిన్‌లకు అందజేశారు. తాండూరు పట్టణం కుమ్మరిగల్లికి చెందిన షాద్ అలీ రొడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇందుకు సంబందించిన రూ. 60 వేల చెక్కును షాద్ అలీకి అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.

నాటుసారా విక్రయిస్తేచర్యలు తప్పవు

..తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్

ఎద్దేముల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త: నాటు సార తయారు చేసిన, విక్రయించిన చర్యలు తప్పవని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. పెద్దేముల్ మండలం దారునివాగుతాండాకు చెందిన రవి అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సార తీసుకెళుతుండగా తాండూరు ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. మంగళవారం రవిఅనే వ్యక్తిని పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ నాటు సారఅమ్మిన, తయారు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సొంత నిధులతో చెరువుకట్ట మరమ్మతులు

ఆమనగల్లు, సెప్టెంబర్16, ప్రభాతవార్త: పదవికాలం ముగిసినా ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలను పొందుతున్న మాజీ సర్పంచ్ మరో గ్రామాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 3లక్షల నిధులు వెచ్చిస్తూ చెరువుకట్టతోపాటు దసరాపండగా పురష్కరించుకుని మట్టితో గ్రామ అంతర్గత రోడ్లను గుంతులు పూడ్చే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. వివరాలలోకి వెళితే...మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామతాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం పదవితో సంబంధంలేకుండా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలనుకొనసాగిస్తున్నారు. శెట్టిపల్లి గ్రామంనుండి ఫిరోజ్‌నగర్, శెట్టిపల్లి నుండి పీర్లగుట్ట రోడ్డును బస్సుల రాకపోకలకు అనువుగా మార్చేందుకు రోడ్లను అభివృద్ధి పరిచారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి ముద్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఫిరోజ్‌నగర్ గ్రామం హద్దుల వరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కాగా ఎగిరిశెట్టి సత్యం సేవలను గ్రామస్థులు కొనియాడుతూ ప్రశంసించారు.

పంటల నమోదుతో రైతుకు ప్రయోజనం

ఆమనగల్లు, సెప్టెంబర్16, ప్రభాతవార్త: రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకుంటే పలు ప్రయోజనాలు పొందుతారని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందాలంటే రైతులు పంటల నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. మంగళవారం ఏఓ శ్రీనివాస్‌గౌడ్ మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామంలో పర్యటించారు. పలు పంటలను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. సాగులోఅవలంభించవలసినవిధానాలను రైతులకు వివరించారు. ఈమేరకు రైతులు పండిస్తున్న పంటల వివరాలను విధిగా నమోదు చేసుకోవాలనితెలిపారు. వివరాలను నమోదు చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తేరైతులుపంటదిగుబడులసమయంలోఅమ్మకంఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు ప్రయోజనాలకు సమస్యలు తలెత్తుతాయని ఏఓ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ గాయత్రి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు పెద్దపీట

చేవెళ్లఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులకు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందని, విద్య అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్, బెల్ట్, షూస్‌లను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అందజేశారు.

ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ విద్య అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. పాఠశాలలు మొదలు పెట్టగానే పాఠ్యపుస్తకాలు అందించిన ఘనత సిఎం రెవంత్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతంను పెంచేందుకు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా నియమించామన్నారు. ఉపాధ్యాయుల కోరత లేకుండా విద్య వ్యవస్థ నడిచే విధంగా సిఎం రెవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రైవెటుకు దీటుగా చదువుకుంటున్నారన్నారు. విద్యార్థులు సక్రమంగా చదువుకుని గ్రామాలకు పెరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుండాల సహాకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్‌ఆర్, మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ ఎంపిటిసిలు బక్కరెడ్డిరవీందర్‌రెడ్డి, గుండాలరాములు, కోత్తకాపు నర్సింహరెడ్డి, మాజీ సర్పంచులు కేసారం శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రయ్య, శ్రీనివాస్‌గౌడ్, బాను, లక్ష్మణ్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పడాల ప్రభాకర్, రమేష్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మహిళ కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు గోనే సరితా ప్రతాప్‌రెడ్డి ,నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, మదుసూదన్‌గుప్తా, రవీందర్, నరేందర్‌గౌడ్, శ్రీరాంరెడ్డి, మాణిక్యం, గోల్లపల్లి యాదయ్య, బుర్లా మహేష్, పాల్గొన్నారు.

ముడిమ్యాల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫామ్స్‌ను అందజేసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

నాణ్యమైన విద్య అందినప్పుడే మెరుగైన సమాజం

ఘట్‌కేసర్‌రూరల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త: అన్ని వర్గాలకు నాణ్యమైన విద్య అందినప్పుడేమెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమౌతుందని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ జడ్పీ పాఠశాలలో దాదాపు 90 వేల రూపాయల స్వంత నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి మాజీ ఎఫ్‌ఎసీసీఎస్ డైరక్టర్ సత్తిరెడ్డితో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో 8 సీసీ కెమెరాలతో పాటు మరుగు దొడ్లకు మరమ్మత్తు పనులు, ప్రహారిగోడ ఎత్తును పెంచినట్లు తెలిపారు. పాఠశాలలో చోరీలు జరుగకుండా మాజీ చైర్మన్ స్వంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఆకతాయిలు లోపలికి ప్రవేశించకుండా ప్రహారిగోడ ఎత్తును పెంచినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు సైతం సహకారం అందించాలని అన్నారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులతో పాటు స్థానిక నాయకులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గుడులకే కాకుండా బడులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఉపాధ్యాయులు తమ స్వంత వ్యాపారాలు వదలి పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌తో పాటు మాజీ సింగిల్ డైరక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. ప్రతాప్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, అర్జున్ రెడ్డి, తిలక్ నాయక్, మహీందర్ నాయక్, రఘురాంరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి, సంతోశ్ నాయక్, కె. ప్రశాంత్, బి. ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యాయులు రాందాస్ గౌడ్, కవిత, అనురాధ, భవానీ, అమరేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబరు 16, ప్రభాతవార్త

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిధిలోని శాంతినికేతన్ విద్యాలయంలో 69వ ఎస్‌జిఎఫ్ శామీర్‌పేట జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించి జిల్లాకు క్రికెట్ క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగ క్రికెట్ పోటీలను జోనల్ సెక్రటరీ జి.సత్తిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చదువులకు మాత్రమే ప్రాముఖ్యతను ఇస్తూ క్రీడలను మొబైల్‌ఫోన్లకు పరిమితం చేస్తున్నారని, దీని వల్ల మానసిక వత్తిడికి యువత తట్టుకోలేక పోతున్నారన్నారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. జోనల్ సెక్రటరీ జి.సత్తిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్-17లో మొదటి స్థానం సాధించామని, అదే విధంగ ఈ సారి కూడ అండర్-14, అండర్-17లోనూ రాణించేలా కృషి జరుగుతుందని ప్రతి ఒక్క క్రీడాకారుడు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. దీనిలో ఎంపికైన క్రీడాకారులు మేడ్చల్ జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు.ో శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్‌రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్‌మోహన్‌రెడ్డి, నరేశ్, రాజశేఖర్, పి.నరేశ్, క్రికెట్ కోచ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు

.

పిహెచ్‌సిలో మెగా హెల్త్ క్యాంప్

దౌల్తాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: స్వస్త నారి శశక్తి పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంప్‌లో బాగంగా దౌల్తాబాద్ పిహెచ్‌సిలో ఈ నెల 17వ తేదిన జనరల్ హెల్త్ క్యాంప్, 20వ తేదిన ఇఎన్‌టి (చెవి, ముక్కు, గొంతు)కు సంబందించిన క్యాంప్, 24వ తేదిన డెంటల్ క్యాంప్, 27వ తేదిన చర్మ వ్యాది క్యాంప్, అక్టోబర్ 1న గైనకాలజి(స్త్రీలకు సంబందించిన వ్యాదులు) క్యాంప్‌లు ఉన్నాయని ఈ క్యాంప్‌లు ఉదయం 10 గంటలనుండి మద్యాహ్నం 2 గంటల వరకు పిహెచ్‌సి దౌల్తాబాద్‌లో జరుగునని ఈ క్యాంప్‌కు సంబందిత స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తారని, ఈ క్యాంప్‌లో క్షయవ్యాది పరిక్షలు కూడ చేయడం జరుగుతుందని దౌల్తాబాద్ మండల ప్రజలు ఇట్టి మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని

పాఠశాలను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్

జిల్లేడుచౌదరిగూడెం, సెప్టెంబర్,16 ప్రభాతవార్త : జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలను అడిషనల్ డైరెక్టర్ లింగయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోనివిద్యార్థులతోమాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోదించిన తీరును పరిశీలించారు. విద్యార్థులకు మంచి బోధనఅందించిఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు సునీత, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

సిడిపిఓ వినతిపత్రం అందజేసిన కార్మిక సంఘం నేతలు

తాండూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త : అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు, డిమాండ్స్ పరిష్కారానికి చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనసూయ ఆద్వర్యంలో తాండూరులో అంగాన్‌వాడి ఉద్యోగులు ప్రాజెక్టు డైరెక్టర్, సీడిపిఒకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 25వేలు ఇవ్వాలని, 45,46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను అమలు చేయాలని, స్కీం వర్కర్లకు కార్మికుల హోదా కల్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ ద్వార సామాజిక బద్రత కల్పించాలని, గాట్యూటి, ఫెన్షన్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు, ప్రమాదవ శాత్తు మరణించిన కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చోరవచూపాలని వినతిపత్రం అందజేశారు.

ఆమనగల్లులో ఆకట్టుకున్న టిఎల్ఎం మేళా

ఎంపిడిఓ కుసుమ మాధురి, కమీషనర్ శంకర్‌నాయక్‌కు మేళా గురించి వివరిస్తున్న ఎంఈఓ పాండు

ఆమనగల్లు, సెప్టెంబర్16, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళా చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన వస్తువులను మేళాలో ప్రదర్శించి వాటిని ఆకట్టుకునే విధంగా విశ్లేషించారు. మండల విద్యాధికారి పాండు అధ్యక్షతన జరిగిన మేళాకార్యక్రమంకు విశేషస్పందన లభించింది. స్థానికఎంపిడిఓకుసుమమాధురి, మున్సిపాలిటికమిషనర్ శంకర్‌నాయక్‌తో పాటు పలురంగాల ప్రముఖులతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయబృందాలు హాజరై మేళాను తిలకించారు. తరగతి గదిలోవిద్యార్థులకుఅర్థమయ్యే భోధనపద్ధతులతోరూపొందించిన చార్ట్స్, వాల్‌పేపర్స్, వస్తువులుతిలకించారు. టిఎల్ఎంమేళానంధర్భంగా పాఠశాలలో ఆవరణలోపండగవాతావరణం సంతరించుకుంది. అనంతరం పాఠశాలఆవరణలోటిఎల్ఎంమేళాముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిఎల్ఎం మేళా ఆవశ్యకత, విశేషం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికలఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రామలక్ష్మి, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఉపాధ్యాయులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టిఎల్ఎం మేళాను సందర్శించిన గ్రామర్‌స్కూల్ విద్యార్థులు

ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

పెంచుతామన్న ఫించన్ల రూపాయలు పెంచి ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వంఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, పెంచుతామన్న ఆసరా ఫించన్ల రూపాయలు పెంచి ఇవ్వాలని సిపిఎంరాష్ట్రకార్యదర్శివర్గసభ్యులుపాలడుగుభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం ఆధ్వర్యంలో పేదలకు వికలాంగులకు, వితంతులకు, వృద్దులకు, ఒంటరి మహిళలకు, వివిధ వర్గాల వారికి ఇస్తున్న ఫించన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఒకటిన్నర సంవత్సరం గడిచినా ఫించన్ల రూపాయలు పెంచి ఇస్తామన్న హామీని అధికారం చేపట్టాక మరవటం శోచనీయమన్నారు. ఇచ్చి వాగ్దానాలు అమలు చేయరు. కొత్త పింఛన్లు కూడ మంజూరు ఇవ్వకపోవటం దారుణమన్నారు. ప్రజాపాలన పేరుతో పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఇకనైనాఅర్హులందరికి ఫిన్షన్లు వికలాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలు ఇవ్వాలని, ఇతర పెన్షన్లు రూ.2వేల నుంచి రూ.4వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారం చేపట్టాక వంద రోజుల్లో పెంచుతామని ప్రకటించి అమలు చేయకపోవటం దారుణమని పేదలను మోసగించే పార్టీలు మనుగడ సాధించలేవని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేయటంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పెన్షన్లు రూపాయలు పెంచి ఇవ్వాల, అర్హులైన వారికి కొత్త పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫింఛన్లు పెంచి ఇవ్వాలని పేద లబ్దిదారులు అందరు కూడ పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు తరలిరావటం జరిగిందని, అధికారంలోకి రాకముందు ప్రజలకు వాగ్దానం ఇవ్వటం, అధికారం చేపట్టాక మరవటం కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణిగా మారిందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశంలో ఫిన్షన్లు పెంచి ఇస్తున్నారని, అదే విధంగ తెలంగాణలోనూ హామీ ఇచ్చిన విధంగ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు ఏడాదిన్నర దాటినా పెన్షన్ల పెంపు ఊసేత్తకపోవటం శోచనీయమని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటానికి సిద్దం అవుతామని జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం హెచ్చరించారు. ఆ తరువాత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలోసిపిఎం నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, సిపిఎంజిల్లాకార్యదర్శి వర్గసభ్యులుఏ.అశోక్, జె.చంద్రశేఖర్, కోమటిరవి, ఏ.వినోద, మీసాల శ్రీనివాస్, ఐ.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, రాథోడ్ సంతోష్, లింగస్వామి, నరేశ్, లక్ష్మణ్, సబిత, ఎం.శంకర్, నాయకులు గణేశ్, మంగ, స్వామి, రమేశ్, ఎం.కిష్టప్ప, నాయకులు, కార్యకర్తలు, పేదలు, మహిళలు పాల్గొన్నారు.

మళ్లీ కాంగ్రెస్ పార్టీదే అధికారం

చేవెళ్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో మళ్లీ కాంగ్రేస్ పార్టీనే అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు సుమారు వంద మంది ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్‌ల సమక్ష్యంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సిఎం రెవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రేస్‌లో చేరుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేందాలంటే కాంగ్రేస్ ప్రభుత్వంతోనే సాద్యమన్నారు. చేవెళ్లలో బిఆర్స్ పార్టీనే లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. బిఆర్ఎస్ నుండి ముడిమ్యాల గ్రామానికి చేందిన నాయకులు వై.సుధాకర్, జనార్దన్, యాదయ్య, వెంకటయ్య, సామయ్య, అబ్దుల్ సబి, అబ్దుల్ హఫీజ్, సామయ్య, శంకర్, ధన్‌రాజ్, ఈ.రాజు, వై.జంగయ్య, జె.నరేష్, సురేష్, వేణు, దీపక్, మహేందర్, ఉదయ్, గోవర్ధన్‌రెడ్డి, రాముని, సిహెచ్ కరుణాకర్, దయాకర్, మదు, శ్రీకాంత్, పవన్, డేవిడ్, దర్శన్, శ్రీరాం, రాము, సన్ని తదితరులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పడాల ప్రభాకర్, బిసి సెల్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలుస్వరూప, సుమలతసాయినాథ్, సినియర్ నాయకులు హరికిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు జి.నర్సింలు, దుర్గేష్, సహకార సంఘం డైరెక్టర్ పడాల రాములు, జంగారెడ్డి, సత్యనారాయణ, పడాల మహేందర్, జనార్దన్, మైనార్టీ నాయకులువాజీద్, లీడ్ ఇండియా శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ గోపాల్, సాయిలు, రామచంద్రయ్య, రవి, భాస్కర్, సునీల్, సంజీవ, మల్లేష్, ఎండినయిమ్, భాఖామీయా, హైమద్, హనిఫ్, చిరంజీవి, పడాల బాబుకుమార్, భాస్కర్, బూర్ల నిరంజన్, ప్రవీణ్, మల్లప్ప, దినేష్‌రెడ్డి, భరత్‌రెడ్డి, రామచంద్రయ్య, లక్ష్యయ్య పాల్గొన్నారు.